సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

తొలిరోజు 30 శాతం పూర్తి..

ఉప్పల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. నియోజకవర్గ పరిధిలోని 10 డివిజన్లలో నిర్వహించిన ఈ కార్యక్రమం తొలి రోజు సజావుగా సాగింది. మొత్తంగా 2,35,000 కుటుంబాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిని సర్వే చేయడానికి 1709 మంది సిబ్బందితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, 1556 మంది ఎన్యుమరేటర్లు, 153 మంది సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటి వద్ద అధికారులు కుటుంబ వివరాలను అడిగి తెలుసుకుని స్టిక్కర్ వేశారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో 95వేల కుటుంబాలకు, 30 వేల కుటుంబాలను కలిసి స్టిక్కరింగ్ వేసినట్లు డీసీ ఆంజనేయులు ప్రకటించారు.


సైనిక్‌పురిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంట్లో వివరాల సేకరణ


సర్వేను ప్రారంభించిన మేయర్ అమర్‌సింగ్


సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



ఇంటింటి సమగ్ర సర్వేలో పాల్గొన్న మేయర్


కార్పొరేటర్ శ్రీదేవి ఇంటి వద్ద జెడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టారు. బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లి వివరాలను సేకరించారు. అనంతరం ఇంటింటికి స్టిక్కరింగ్‌తో మొదలు పెట్టారు. ఈ సర్వేలో ఎన్యూమరేటర్లకు కుటుంబ వివరాలు అందించి సహకరించాలని కోరారు.
– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.


అల్వాల్‌లో శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతి


వల్వర్‌నగర్‌లో కార్పొరేటర్ స్వర్ణరాజ్


కార్పొరేటర్ ప్రభుదాస్ ఇంట్లో వివరాల సేకరణ


స్టిక్కర్లు వేయిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

సర్వేతో ఒరిగేదేమీలేదు : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి


సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే మంచిదైనప్పటికీ సర్వే విధానంలో పలు అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే ద్వారా ప్రజల వివరాలు ఉన్నాయని, తిరిగి సర్వే చేయడంలో అర్థం లేదన్నారు. కులగణన కూడా సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం చేయాల్సి ఉండగా.. కొత్తగా సర్వే మొదలు పెట్టడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదన్నారు. రిజర్వేషన్లు పెంచాలంటే పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉందన్నారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత ప్రతి ఒక్క వర్గానికి అవకాశం కల్పిస్తేనే ఉపయోగపడుతుందన్నారు. విష్ణుపురి ఎక్స్‌టెన్షన్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, డీసీ రాజులు సర్వేను ప్రారంభించారు. సుమారు 1176 మంది సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారు. 28,800 స్టిక్కర్లు ఇంటింటికి తిరిగి అతికించారు. డీసీ రాజు మాట్లాడుతూ.. మూడ్రోజులు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి సర్వేఫామ్‌ను అందజేస్తామన్నారు.

సమగ్ర సర్వేల్లో ప్రజలంతా పాల్గొనాలి : ఎమ్మెల్యే బండారి


సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీ జగన్

కాప్రా: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజలు పాల్గొని వివరాలు తెలపాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్‌తో కలిసి సైనిక్‌పురిలో సర్వేను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సర్వే ద్వారా సామాజిక, ఆర్థిక, కుల, విద్య, స్థితిగతులపై అంచనా వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సర్వే ద్వారా ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబంతో మాట్లాడి వివరాలు సేకరిస్తారన్నారు.

వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ



రామంతాపూర్: రామ్‌శంకర్‌నగర్‌లోని మమత వృద్ధాశ్రమంలో బుధవారం ప్రముఖ సినీహీరో అల్లుఅర్జున్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గడ్డం రవికుమార్ మాట్లాడుతూ.. సమాజ సేవలో పాల్గొనాలని తమ హీరో ఇచ్చిన పిలుపు మేరకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. సినీ మ్యూజికల్ డైరెక్టర్ కృష్ణ, మహ్మద్ ముస్తాక్, మహ్మద్ షరీపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు పూర్తి చేస్తాం


దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలో మిగిలిన సీసీరోడ్డు పనులను త్వరలోనే చేపట్టి పూర్తిచేయిస్తామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. బుధవారం అన్నపూర్ణకాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలో ఆమె పర్యటించారు. పలు సిమెంట్ రోడ్లకు ప్రతిపాదనలు తయారు చేశారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడుతామన్నారు. బీఆర్‌ఎస్ నేతలు విఠల్‌యాదవ్, నమిలికొండ భూపాల్‌రెడ్డి, బిక్షపతి కాలనీవాసులు పాల్గొన్నారు.

అభినందన

గౌతంనగర్: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌ను బుధవారం గౌతంనగర్‌కు చెందిన మాల మహానాడు ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నరహరిరావు, సాదు పరమేష్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఎస్సై శ్రీనివాస్‌లు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొంగల అకృత్యాలు, పోకిరీల బెడద అధికమవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. స్థానికుల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ కోరారు.

మల్లాపూర్: సైబర్‌క్రైమ్, మోసాలపై పోలీసులు నాచారం రిలయన్స్ మార్ట్‌లో సిబ్బందికి అవగాహన కల్పించారు. బుధవారం నాచారం ఇన్‌స్పెక్టర్ రుద్వీర్‌కుమార్ మాట్లాడుతూ.. ఫెడెక్స్ మోసం, నకిలీ అరెస్ట్, తక్షణ రుణయాప్‌లు, ఓలెక్స్ మోసాలు, లింక్‌లు, క్యూఆర్‌కోడ్, కేవైసీ మోసాలపై అవగాహన కల్పించారు. మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటయ్య ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్, బీఎస్‌ఎన్‌ఎల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ గంగా భవానీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ బాలసరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వసంతపురి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఓల్డ్ మీర్జాలగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఓల్డ్ మీర్జాలగూడ, పీవీఎస్‌కాలనీ తదితర ప్రాంతాలు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గోపాల్ ప్రకటించారు.

అల్వాల్: విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా గురువారం యాప్రాల్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ లక్ష్మీబాయి వివరించారు. 11కేవీ తులసీ గార్డెన్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు శాలిని గార్డెన్స్, సీబీఆర్ కృష్ణవేణి ఎస్టేట్, సంగమిత్ర, సాయిలీల, స్కందగిరి, రాందాస్‌నగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కాప్రా: సైనిక్‌పురి సబ్ స్టేషన్ పరిధిలో గురువారం పలు కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ ఏ.సత్యనారాయణ తెలిపారు. శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్న ఏఈ ఎన్.వేణుగోపాల్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీసాయి భవానీనగర్, సాయిరాంనగర్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ, ఎస్సీబస్తీ, ఆనందనగర్ కాలనీ, బొమ్మక్ బ్రదర్స్ కాలనీ, బృందావన్ కాలనీ, ఈస్ట్ హనుమాన్‌నగర్, వెస్ట్ హనుమాన్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మల్లాపూర్: మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీ ఫీడర్ పరిధిలో గురువారం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు శ్రీనివాస్ స్కూల్ లైన్ మై ఫ్లవర్ గ్రాండ్, పార్క్ అపార్ట్‌మెంట్స్ జనప్రియ టౌన్‌షిప్ అన్నపూర్ణకాలనీ, లింగమయ్యకాలనీ విద్యుత్‌సరఫరాను నిలిపివేస్తున్నట్లు మల్లాపూర్ విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



రామంతాపూర్: ప్రధాన రహదారిలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ బుధవారం రూ.1,50,000ల విరాళం అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. నల్లపోచమ్మ అమ్మవారిని ఆరాధిస్తే అన్ని శుభాలే జరుగుతాయన్నారు. బీఆర్‌ఎస్ నేతలు సూరం శంకర్, చాంద్ పాషా, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, నరసింహ, సాయి, మనిసాగర్, ఆపిల్ శ్రీనివాస్, నందు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే ధ్యేయం


బాబానగర్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే ధ్యేయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ బాబానగర్‌లో రూ.22 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. డీజీఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీవాసులు సూర్జం శివ, శైలేష్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం రూ. 8 లక్షలతో చేపట్టిన విద్యుత్ స్తంభాల తరలింపు, కొత్తవాటి ఏర్పాటు పనులను ఆయన మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. కాలనీలో త్వరలోనే బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేస్తున్నామన్నారు. కాలనీవాసులు ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు. నాయకులు కోటేష్, జనార్దన్, కుమార్, సతీష్, బాగ్యానంద్, జ్ఞానేశ్వర్, ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

కాలనీ ముఖద్వారానికి భూమిపూజ

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ సాయిహిల్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ముఖద్వారం కమాన్ ఏర్పాటుకు బుధవారం స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. మధుసూదన్, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, బాను, 25వ డివిజన్ కాలనీలవాసులు పాల్గొన్నారు.

అమ్మవారి చీరల బహిరంగ వేలం

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని సహస్రలింగేశ్వరస్వామి ఆలయంలోని అమ్మవారి చీరలు బహిరంగ వేలం వేయనున్నట్లు ఆలయ మేనేజర్ సీహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. శ్రీలలితాంబ అమ్మవారికి కానుకలుగా వచ్చిన చీరలు ఈనెల 11, 18న బహిరంగ వేలం వేయనున్నట్లు ప్రకటించారు. దేవస్థాన ప్రాంగణంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ వేలంపాటలో ఆసక్తిగల వారు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

చిత్తశుద్ధి లేకుంటే సెలవు పెట్టండి !

మల్కాజిగిరి: ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేకుంటే సెలవు పెట్టి ఇంటివద్దనే ఉండాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఇంజినీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. బుధవారం విష్ణుపురికాలనీ నుంచి రాజీవ్‌గాంధీనగర్ వరకు రూ. 2కోట్లతో నిర్మించిన బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలించారు. పనులను నిలిపివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీచేయాలన్నారు. పారిశుద్ధ్యం, చెట్ల కొమ్మల తొలగింపు, వీధిదీపాల ఏర్పాటు తదితర పనులపై సూచనలు చేశారు. అధికారులు ఏఈలు నవీన్, వెంకటేష్, శ్రీనివాస్, సిబ్బంది గిరి, రాజు, వెంకటేష్, వీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఏఈ నవీన్‌ను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాల్‌రెడ్డి


నాగిళ్లను సత్కరించిన కుషాయిగూడ రెడ్డి సంఘం ప్రతినిధులు

కుషాయిగూడ: మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన నాగిళ్ల బాల్‌రెడ్డిని బుధవారం కుషాయిగూడ రెడ్డి సంఘం ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు చిటుకుల నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మొగిలి రాఘవరెడ్డి, ప్రతినిధులు రాఘవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా జ్యోతి



కుషాయిగూడ: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన బొల్లం జ్యోతి నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ బుధవారం ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల స్థాయి నుంచి ఎమ్మార్పీఎస్‌లో పనిచేస్తున్న తనకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీలను ఏబీసీడీలుగా విభజించాలన్న కోర్టు తీర్పు అమలు జరిగేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

మెగా రక్తదానం శిబిరం



కుషాయిగూడ: శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ ఝాన్సీలక్ష్మీబాయి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈసీఐఎల్‌లోని శ్రీ చైతన్య సరస్వతి భవన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరై రక్తదానం చేశారు. విద్యాసంస్థల ఏజీఎం కృష్ణ, ఆర్ఐ హరికృష్ణ, కో– ఆర్డినేటర్ జయపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోరా ఆవిర్భావ దినోత్సవంలో..

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరోరా యూనివర్సిటీ పర్వతాపూర్ క్యాంపస్ రెండో వార్షిక ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం తలసీమియా భాదితుల కోసం అకాడమీతో కలిసి అరోరా క్యాంపస్ సెమినార్‌హాల్‌లో మేఘా రక్తదానశిబిరాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీలత చేపూరి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకులు నిస్వార్థంగా తలసీమియా బాధితులకు కోసం సుమారుగా 100 యూనిట్ల రక్తాన్ని దానం చేయడం అభినందనీయమన్నారు. సమన్వయకర్తగా డా.రాకేష్‌చంద్ర నర్వా, కో– ఆర్డినేటర్ డాక్టర్ గాయత్రి, కె. చంద్రశేఖర్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

వ్యక్తి అదృశ్యం


లింగాల శేఖర్

మేడిపల్లి: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న లింగాల శేఖర్ (35) వృత్తిరీత్యా ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తరచూ మద్యం తాగి ఇంటికి రావడంతో తల్లి జయమ్మ కుమారుడిని మందలించింది. దీంతో గతనెల 26న ఉదయం ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేతల రిమాండ్

మల్లాపూర్: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను నాచారం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. నాచారం సీఐ రుద్వీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఓటీ, నాచారం పోలీసులు సంయుక్తంగా స్టింగ్ ఆపరేషన్ చేపట్టారు. నిందితుల వివరాలను నాచారం సీఐ వెల్లడించారు. మల్లాపూర్ గోకుల్‌నగర్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన సుధమకుమార్(24) కొంత కాలంగా గంజాయి సప్లై చేస్తున్నాడు. మల్లాపూర్ గోకుల్‌నగర్‌లో గంజాయిని ఆకాష్‌యాదవ్ (20) పవన్‌కుమార్ (25)లకు విక్రయిస్తుండంగా మాటు వేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. 113 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితుల రిమాండ్‌కు తరలించారు.